సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 07, జనవరి 2024 పేజీలు - 8

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



## కుందూరు జైవీర్

హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా హాలియా మండల పరిధిలోని తిమ్మాపురంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన" కార్యక్రమం చేయడం జరిగినది. అందులో భాగంగా అనుముల మండలం తిమ్మాపురం గ్రామానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లినాగార్జున సాగర్ యంగ్ అండ్ డైనమిక్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి. కార్యక్రమంలో మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందజేయడం మిగతా 2లో

# ప్రాచీన ఆలయాలకు పూర్వ వైభవం తెస్తాం

## డిప్యూటీ సింఎం భట్టి

### వెంకటేశ్వరస్వామి ఆలయంలో భట్టి ప్రత్యేక పూజలు

### ఎమ్మెల్యే పద్మావతి ఆధ్వర్యంలో డిప్యూటీ సిఎంకు ఘన స్వాగతం



మునగాల, మేజర్‌న్యూస్ : ప్రాచీన ఆలయాలకు పూర్వ వైభవం తెస్తామని డిప్యూటీ సింఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం మునగాల మండలం బరాఖత్ గూడేం లో వెంకటేశ్వరస్వామి ఆలయం లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.ఎన్నికల హామీలన్నింటిని అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాల పార్టీ అన్నారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పద్మావతి ఆధ్వర్యం లో డిప్యూటీ సిఎం కు ఘన స్వాగతం పలికారు.ఈకార్యక్రమం లో ఎంపీపీ యలక బిందు, జడ్పీటీసీ ప్రమీల శ్రీనివాస్,స్థానిక నాయకులు ఓరుగంటి రవి,వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య,మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం జన్-మన్ కార్యక్రమం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్





**నల్లగొండ జిల్లా బ్యూరో**

ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎం-జన్‌మన్) కార్యక్రమం శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పిఎం జన్‌మన్)కు 15 నవంబర్ 2023న ప్రధాన మంత్రి ప్రారంభించాని తెలిపారు.కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖతో పాటు 8 అనుబంధ లైన్ మంత్రిత్వ శాఖలు ఈ కార్యక్ర మాలు అమలు చేస్తాయని ఆయన వివరిం చారు. ఈ పథకం ఆర్థిక సంవత్సరం 2023-24 నుండి 2025-26 వరకు అమలు చేయబడుతుందని అన్నారు. 11 కీలక అంశాలపై దృష్టి సారించి మొత్తం రూ.24,104 కోట్ల రూపాయల బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం కేటాయింపు చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలోని పెద్దవూర, చందంపేట,గుండ్లపల్లి, నేరేడుగొమ్ము మండలాల పరిధిలోని నెల్లికల్, చిత్రియాల, గోనబోయిన పల్లె, కంబాలపల్లి, రేకుల వలయం, పొగిళ్ల తిమ్మాపూర్, గన్నేరులపల్లి గ్రామ పంచాయితీ పరిదిలోని చెంచు జనాబాకు ఈ సంక్షేమ కార్యక్రమాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పథకం అమలులో భాగంగా పక్కా గృహాల మంజూరు, అనుసంధాన రోడ్లు, కుళాయి నీటి సరఫరా, హాస్టళ్ల నిర్మాణం, వృత్తి విద్యా నైపుణ్యాభివృద్ధి, సంచార మెడికల్ వైద్య సేవలు, అందరికీ పోషకాహారం, అంగన్వాడీ కేంద్రల ఏర్పటు, ఉన్నత జీవన ప్రమాణాలు, సుదూర మారు మూల ప్రాంతాలకు టెలిఫోన్ సౌకర్యం కల్పించడం మొదలగునవి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అదే విధంగా పీఎం-జన్‌మన్ కింద ఆదివాసీలకు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, కులం సర్టిఫికేట్, జన్‌దన్ బ్యాంకు అకౌంట్, మొదల గునవి వారి చేత దరఖాస్తు చేయించి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పివిటిజిలను జియో ట్యాగింగ్ చేయాలన్నారు. ఆదివాసీ లకు కిసాన్ క్రెడిట్, పిఎం క్రెడిట్, పిఎం కిసాన్ నమ్మాన్ నిధి, మొదలగు వాటిని ఇప్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జె. శ్రీనివాస్, జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో నారసింహుని జన్మ నక్షత్ర స్వాతి పూజలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శనివారం నారసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి శతఘటాభిషేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో యాదాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణచేశారు. నారసింహుని జన్మనక్షత్రం సందర్భంగా 108 శత కలశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి శతకలశాలలోని జలాలకు ప్రత్యేక పూజలు చేసి పాలు, పెరుగుతో వేదమంత్రలు, మంగళ వాయిద్యాల నడుమ నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు ఆలయ అర్చకులు. స్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం పూజలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సతీసమేతంగా మాజీ గవర్నర్ నరసింహన్ శుక్రవారం రాత్రి దర్శించుకుని యాదాద్రిలో విడిది గృహంలోనే బసచేసి శనివారం ఉదయం స్వామివారి అష్టోత్తర శతఘటాభిషేక పూజల్లో పాల్గొన్నారు. యాదాద్రి ఆలయంతో పాటు అనుబంధ ఆలయంలో కూడా యధావిధిగా ఉత్సవాలు నిర్వహణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం.రామకృష్ణారావు, అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, డిఈఓ దోర్బల భాస్కర్ శర్మ, ఏఈఓ రఘు, సూపరింటెండెంట్‌లు రాజన్ బాబు, సురేందర్ రెడ్డి, ఆలయ ఇన్‌చార్జ్ డంగు శ్రవణ్ అధికారులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను జాగ్రత్తగా ఆన్‌లైన్ చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే



మోత్కూర్, మేజర్‌న్యూస్ : అభయ హస్తం ఆరు గ్యారెంటీల పథకం లబ్ధికోసం ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తులను జాగ్రత్తగా ఆన్‌లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే అధికారలకు సూచించారు. శనివారం స్థానిక మండల అబివృద్ధి అధికారి కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు ప్రక్రియను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని, దరఖాస్తులో పేర్కొన్న వివరాలను మాత్రమే ఆన్ లైన్ లో నమోదు చేయాలని, నమోదు అనంతరం పునః పరిశీలించి ఆన్ లైన్ లో అందించాలని తెలిపారు. దరఖాస్తు పంపిన తర్వాత వచ్చే నెంబరును దరఖాస్తు మీద తప్పనిసరిగా వ్రాయాలని సూచించారు. ఆన్‌లైన్ నమోదును తరచూ పరిశీలిస్తుండాలని, ఆన్ లైన్ పూర్తి అయిన దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యాదయ్య, తహసిల్దార్ రాంప్రసాద్, ఎంపిడిఓ మనోహరరెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలు రద్దుచేయాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : డ్రైవర్లకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలు రద్దుచేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా రవి నాయక్ కోరారు. డ్రైవర్లతో కలిసి కోదాడ – హుజూర్‌నగర్ జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. నిరసనలో నాయకులు బర్మావత్ రాజు నాయక్, బానోతు శివలాల్, డ్రైవర్లు భూక్యా శ్రీనునాయక్, భూక్యా నాగేశ్వరరావు, భూక్యా చంద్రశేఖర్, సైదులు, సతీష్, మురళి, రాహుల్, గోపి పాల్గొన్నారు.

## వేబ్రిడ్జి ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి





కోదాడ, మేజర్‌న్యూస్ : హుజూర్ నగర్ రోడ్డులో శ్రీ లక్ష్మి గణపతి వేబ్రిడ్జిని ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించారు. నిర్వాహకులు అంబటి వీరారెడ్డి, ముస్కుల వీరారెడ్డిలను అభినందించారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పార సీతయ్య, సామినేని ప్రమీల రమేష్, కందుల కోటేశ్వరరావు, బొలిశెట్టి నాగేంద్రబాబు, కోటిరెడ్డి, నిరంజన్ రెడ్డి, వట్టికూటి నాగయ్య పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ క్యాలెండర్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : న్యూ ఇయర్ క్యాలెండర్స్‌ను ఎమ్మెల్యే పద్మావతి ఆవిష్కరించారు. అడ్వకేట్స్ చింతకుంట్ల రామిరెడ్డి, బాడిశ వీరభద్రం, నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## సిపీఎం నాయకులు గంగయ్య చారి మృతి పార్టీకి తీరని లోటు



నడిగూడేం, మేజర్‌న్యూస్ : సిపీఎం నాయకులు గంగయ్య చారి మృతి పార్టీకి తీరని లోటు అని మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం నాయకులు గంగయ్య చారి మృత దేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. గంగయ్య చారి తండ్రి జూలూరి వెంకట రామ నర్సయ్య మునగాల పరగణాలో కమ్యూనిష్టు ఉద్య నిర్మాతగా ఉండి జమిందారి వ్యతిరేక ప్రజా పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపారని గంగయ్య చారి కుటుంబం కమ్యూనిష్టు ఉద్యమానికి అంకిత మైందని స్మరించారు, గంగయ్య చారి కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎమ సీనియర్ నాయకులు బీరవల్లి సీతారామి రెడ్డి, వార్డు సభ్యులు లతీఫ్ బాబు, శాఖ కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, సిఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, రైంటాల శ్రీను, వీరబాబు, కొప్పుల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఈనెల 12,13,14 తేదిలలో సంక్రాంతి సంబరాలు

### – యాస సంతోష్‌రెడ్డి



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః ఆదివారం ఉదయం 11 గంటలకు భువనగిరి పట్టణంలోని సిఎస్‌ఎన్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 12,13,14 తుదిలలో జరుగు సంక్రాతి సంబరాలు మరియు జిల్లా స్దాయి,గ్రామీణ క్రీడల సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెల్పారు. ఈ సమావేశం నకు ముఖ్య అతిధిగా తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డి పాల్గోంటున్నారని మీడియా కో-అర్డినేటర్ యాస సంతోష్ రెడ్డి తెల్పారు.

## మారమ్మతల్లి విగ్రహ పునః ప్రతిష్టాపన

### కార్యక్రమములో పాల్గోన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ ః భువనగిరి మండల పరిదిలోని గౌస్ నగర్ గ్రామములో ని పవిత్ర దేవాలయం మారమ్మతల్లి ఆలయంలో జరిగిన మారమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్టా కార్యక్రమములో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి అమ్మవారి ప్రత్యేక దీవెనలు అందజేసారు. ఈ కార్యక్రమములో గ్రామ ప్రజలు మరియు భక్తులు పాల్గోన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుందని ఆయన అన్నారు. అంతే కాకుండా సామాన్యులను ఇబ్బంది పెట్టొద్దని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమలో ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మార్వో జయశ్రీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మలిగి రెడ్డి లింగారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్, కుందూరు రాజేందర్ రెడ్డి, ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ యాదవ్, తిమ్మాపురం గ్రామ సర్పంచ్ గానుతుల వెంకటమ్మ, -సోమిరెడ్డి గ్రామ ఉపసర్పంచ్ అనిత - రమేష్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం అమరేందర్ రెడ్డి, గుర్రం లింగారెడ్డి, బద్దేపాక విఘ్నేష్, గాదె శ్రీను, పశిక రవి, వడ్డే లింగారెడ్డి, పల్లెర్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును పరిశీలించిన అధికారి



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మున్సిపాలిటీ కార్యాలయ పరిధిలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలకు వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయు విధానాన్ని రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తప్పులు లేకుండా దరఖాస్తులను ఆన్ లైన్ లో నమాదు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 5630 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.

## తుమ్మలపల్లిలో ధ్వజస్తంభ ప్రతిష్ట

### హాజరైన ఎమ్మెల్యే పద్మావతి







కోదాడ (మోతె), మేజర్ న్యూస్ : మోతె మండలం తుమ్మలపల్లిలో సీతారామచంద్ర స్వామి దేవాలయంలో విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ట నిర్వహించారు. ఎమ్మెల్యే పద్మావతి హాజరై పూజల్లో పాల్గొన్నారు. గ్రామస్తులతో ముచ్చటించారు. నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలు అందించడమే సంస్థ లక్ష్యం

### స్వయం కృషి సొసైటీ జనరల్ మెనేజర్ గడ్డం సాంబ శివరావు





నడిగూడేం, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే సంస్థ లక్ష్యం అని స్వయం కృషి సొసైటీ జనరల్ మెనేజర్ గడ్డం సాంబ శివరావు అన్నారు.శనివారం నడిగూడేం మండల కేంద్రంలో కామినేని హస్పిటల్ సౌజన్యంతో స్వయం కృషి సొసైటీ ఆధ్వర్యం లో నడిగూడేం లో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిబిరం లో 185 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారని 48 మందికి చికిత్స అవసరం ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 8న నార్కెట్‌పల్లి కామినేని వైద్యశాల కు బస్సు లో ఉచితంగా తీసుకెళ్ళి చికిత్స అందించన్నుట్లు తెలిపారు.ఈకార్యక్రమం లో వైద్యశాల జనరల్ మేనేజర్ మురళీ కృష్ణ, డాక్టర్లు మనీష్, కీర్తన,రవి కుమార్,విశాంత్,సొసైటీ కోఆర్డినేటర్ జిల్లేపల్లి జాషువా, డైర్కటర్ శ్యామ్,నాయకులు పందిరి లక్ష్మీ నరసింహా రెడ్డి, వీరన్న,పల్లపు నాగేశ్వరావు,బూరుగడ్డ థామస్,దుర్గారావు,గోవర్ధన్ పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా బద్దం వాసుదేవ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని గూడురు గ్రామానికి చెందిన బద్దం వాసుదేవ రెడ్డి యాదాద్రిభువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షుడిగా నియమితులైన్నారు. శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి చేతుల మీదగా నియామకపత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా బద్దం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ 2020లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి 2050 ఓట్లలో జిల్లా కమిటిలో మొదటి ప్రధాన కార్యదర్శి గెలుపొందడం జరిగిందని అన్నారు.అప్పటి నుండి పార్టీలో చురుకుగా పాల్గొని పార్టీ కోసం,పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేశానని అన్నారు.ఎమ్మెల్యే కుంభం గెలుపు కోసం ఎంతో కష్టపడానని అదేవిధంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా తన నియామకానికి సహకరించిన కసిరెడ్డినారాయణ రెడ్డి, బర్రె నరేష్,ప్రభాకర్, ఎలిమినేటి సురేష్, పుట్ట గిరిష్, మనోజ్, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గడ్డం బాలకృష్ణ గౌడ్,సురకంటి సత్తి రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులను వేంటనే విడుదల చేయాలి

### - ఎస్ఎఫ్ఐ



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సోషల్ వెల్ఫేర్,బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్,ట్రైబుల్ వెల్ఫేర్ వసతి గృహలలో ఉన్న విద్యార్దులకు పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కమీటి ఆద్వర్యంలో జిల్లా ఆదనపు కలెక్టర్ భాస్కర రావుకు వినతి పత్రంను ఇచ్చి మాటలాడుతు సంక్షేమ రంగంలో మెస్ బిల్లులు రూ॥5,485 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని,గత ఐదు నెలలుగా మెస్ బిల్లులు విడుదల కాక వసతి గృహలలో చదువుతున్న విద్యార్దులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్దులకు మెను ప్రకారం భోజనం పెట్టడడం లేదని,సంక్షేమ అధికారులు అప్పులు తీసుకు వచ్చి మరి విద్యార్దులకు సరైన సమయంలో భోజనాలు పెడుతున్నారని, ఒక్కో వార్డెన్ గత 10 నెలలుగా సుమారుగా 10లక్షలు అప్పులు తీసుకు వచ్చి పెడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచినారు.పెరిగిన ధరలతో టెండర్‌దారులు చేతులు ఎత్తివేసినారని, ఇక వార్డెన్‌లు ప్రైవేటుగా నిత్యావసర సరుకులను తీసుకు వస్తున్నారని తెల్పారు. ఈ సందర్భంగా విద్యార్దులకు మెస్ బిల్లులలో అవకతవకలు జరేగే అవకాశం కలదని తెల్పారు. ఇంటర్మిడియట్ విద్యార్దులకసరీలకు దగ్గర పడుతున్నా సందర్భంగా వారికి పౌష్టికాహారం అందిచాల్సిన అవసరం ఎంతైన ఉన్నదని తెల్పారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా సహయ కార్యదర్శి చింతల శివ, పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహూల్, నాయకులు ఎండి నేహల్, నాగారం శివ, ఈర్ల కార్తీక్, రామోజీ, రమణ తదితరులు పాల్గోన్నారు.

## ద్విచక్ర వాహన దొంగలు అరెస్ట్

### చాకచక్యంగా పట్టుకునే ఎస్ఐ రిమాండ్ చేసినట్లు తెలిపిన సీఐ



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాత ఊరులో గల బోడ యాదయ్య తండ్రి రాములుకి చెందిన బుల్లెట్ ద్విచక్ర వాహనాన్ని అక్టోబర్ 27వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించగా బాధితుడు కొండ మల్లేపల్లి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు చాకచక్యంగా విచారణ జరిపి దొంగలను అరెస్ట్ చేశారు. దొంగతనం చేసిన గంటే కంపు మధు కుమార్ తండ్రి యాదయ్య కాజీరామారం గ్రామం తిప్పర్తి మండలం గా గుర్తించి మరొకరు కారం శ్రీకాంత్ అలియాస్ బుడ్డి అలియాస్ డైమండ్ తండ్రి స్వామి బంజారా కాలనీ కోదాడ చెందిన వ్యక్తిగా గుర్తించి ఇద్దరిని అరెస్టు చేసినట్లు కొండమల్లేపల్లి సీఐ రాఘవేంద్ర రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. దొంగిలించిన వాహనంలో ఒకటి బుల్లెట్, మరొకటి పల్సర్ ద్విచక్ర వాహనం అన్నారు. ఈ ద్విచక్ర వాహనాన్ని నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో పరిధిలో దొంగిలించడం జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ రెండు ద్విచక్ర వాహనాలను రికవరీ చేసి దొంగతనం చేసిన వ్యక్తులను రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కొండమల్లేపల్లి సిఐ రాఘవేందర్ రెడ్డితో పాటు ఎస్సై వీరబాబు ఏఎస్ఐ ఆంజనేయులు, హేమ నాయక్, గురువారెడ్డి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## పగటిపూట దొంగతనం చేసిన వ్యక్తులను అరెస్ట్

### సొత్తు రికవరీ

### సిఐ రాఘవేంద్ర రెడ్డి, ఎస్ఐ వీరబాబు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో పగటిపూట ఇంట్లో ఎవరు లేని సమయంలో దొంగలు నిఘా ఉంచి దొంగతనం చేసి పరారైన సంఘటనలు వారిని గుర్తించి అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు కొండమల్లేపల్లి సీఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్ఐ వీరబాబు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి దొంగలను అరెస్ట్ చేసినట్లు విలేకరుల ముందు ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. గతంలో కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో జేబీ కాలనీలో నివాసం ఉంటున్న రమావత్ ఫుల్ సింగ్ తండ్రి బిచ్చు ఇంట్లో జనవరి 1వ తేదీన ఎవరు లేని సమయంలో పగటిపూట దొంగతనం చేసి ఇంట్లో ఉన్న 90 వేల రూపాయల నగదును అపహరించారు. ఫిర్యాదు మేరకు దొంగతనంలో కొండమల్లేపల్లికి చెందిన దేవరాయ సత్యనారాయణ తండ్రి మారయ్యగా గుర్తించి వారిని చాకచక్యంగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లుగా సీఐ రాఘవేంద్ర రెడ్డి, ఎస్ఐ వీరబాబు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో సిబ్బంది హేమనాయక్, భాస్కర్, వెంకటేశ్వర్లు, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా పథకాలను అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

### వార్డు ఇన్చార్జి సులువ చంద్రశేఖర్



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః రాజకీయలకు అతీతంగా పథకాలను అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ 25 వ వార్డు ఇన్చార్జి సులువ చంద్రశేఖర్ అన్నారు. శనివారం పట్టణంలోని 25వ వార్డులో ప్రజాపాలన విజయవంతం చేసిన వార్డు ఆఫీసర్లు బండ్ల అన్నపూర్ణ, మెరిగ ముత్యాలు, తెల్లబోయిన హేమలనతలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రజా పాలన ద్వారా ఆరు గ్యారెంటీ పథకాల కొరకు అర్హులైన ప్రజలందరి దగ్గర దరఖాస్తులు స్వీకరించి, దరఖాస్తు చేసుకున్న వారికి రాజకీయాలకు అతీతంగా పథకాలను అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దగ్గరకు వచ్చి ఆరు గ్యారెంటీ పథకాలు అమలుకు ప్రజాపాలన ద్వారా గృహజ్యోతి, మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాలకు దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, అనంతరం నిజమైన లబ్దిదారులకు పథకాలు అందుతాయని అలాగే ప్రజలు దరఖాస్తుల గడువు పూర్తి అయ్యింది అని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇది నిరంతర ప్రక్రియని తహసిల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు నలమాద ఉమ, సరిత, పిల్లి శివశంకర్, దగ్గుపాలి రమేష్, కలం సంపత్, ఓర్సు వెంకన్న, తోట ఉపేందర్, షేక్ యూసఫ్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మావతికి సమస్యల పై వినతుల వెల్లువ





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలోని పలువురు నాయకులు, ప్రజలు తమ సమస్యలపై ఎమ్మెల్యే పద్మావతికి వినతి పత్రాలు అందజేశారు. ఆయా సమస్యలను ఎమ్మెల్యే పద్మావతి వెంటనే తెలుసుకొని, సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం ఆదేశాలు జారీచేశారు.

## భువనగిరి పార్లమెంట్ టికెట్ చెవిటి వెంకన్నకు ఇవ్వాలి

### జటంగి గణేష్ యాదవ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను బీసీ బిడ్డ అయిన చెవిటి వెంకన్న యాదవ్‌కు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జటంగి గణేష్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రైతుబిడ్డ, కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దశాబ్దాల కాలంగా పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలను సైతం అడ్డుపెట్టి నిరంతరం ప్రజాసమస్యల కొరకై, ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్న చెవిటి వెంకన్న యాదవ్‌కు ఎంపీ టికెట్‌ను కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండాల ముత్యాలు,గుండాల దేవలింగం, మట్టిపల్లి లింగయ్య, దండ సతీష్, భూపతి వెంకన్న, భత్తిని మురళి, ఉప్పుల వీరయ్య, శ్రీశైలం, దండ లింగయ్య, సతీష్, సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## "ఆరు గ్యారంటీ"పథకాలను జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు

### – కల్యా స్వాతి

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః ఇటీవల శాసన సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పేద ప్రజలకు ఇచ్చిన "ఆరు గ్యారంటీ"పథకాలను అధికారంలోకి



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తున్న తీరును జీర్ణించుకోలేని బీఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లే కార్యక్రమమును చేపడుతున్నారని భువనగిరి పట్టణ కాంగ్రెస్ మహిళ ఆధ్యక్షురాలు కల్యా స్వాతి అన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణ కాంగ్రెస్ ఆద్వర్యంలో భువనగిరి బస్టాండ్‌ను సందర్శించి, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మహిళ బస్ సౌకర్యంను మహిళలను బస్ డ్రైవర్లను, కండక్టర్‌లను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం కల్యా స్వాతి మాటలాడుతు ఇలాంటి మంచి పథకాలను పేద తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అందిచడం గొప్ప విషయం అని,ఇది తెలుసుకొకుండ బీఆర్ఎస్ నాయకులు అవాకులు చెవాకులు మాటలాడడం వారి విజ్ఞతకే వదిలేయడం జరుగుతుందని తెల్పారు. రాబొయె రోజులలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై తిరుగుబాటు చేస్తారని,గత ఎన్నికలలో ఓటుతో బుద్ది చెప్పిన వీరిలో మార్పు రాలేదని,రాబోయె పార్లమెంట్ ఎన్నికలలో తగిన బుద్ది చెప్పుతారని అన్నారు. ఈ కార్యక్రమములో పాల్గోన్నారు.

## మాడవీధుల్లో ఊరేగింపుతున్న స్వామివారి జోడు సేవ





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్య క్షేత్రంలో శనివారం అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణం తో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచ నారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వార బంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 29,40,458. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని శనివారం శ్రీ హరినాథ్ రెడ్డి రీజినల్ ఫైర్ ఆఫీసర్, శృత కీర్తి ఐపిఎస్ ఇంటలిజెన్స్ ఎస్పీ దంపతులు దర్శించుకున్నారు.

## మృతురాలు కుటుంబానికి పలువురు నాయకుల సంతాపం వ్యక్తం

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు మారగాని వెంకన్న మాతృమూర్తి మారగాని జయమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందగా మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు జయమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ



సానుభూతిని తెలియజేశారు. సానుభూతి తెలియజేసిన వారిలో సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, ఎంపిటిసి 2 పన్నాల రమా మల్లారెడ్డి, కట్ట మల్లారెడ్డి, మహేశ్వరం చంద్రకళ వెంకన్న,కాప రవికుమార్, పిఏసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, భూరెడ్డి సంజీవరెడ్డి, సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, లింగాల రామచంద్రయ్య, బొడ్డుపల్లి అంజయ్య, బండపల్లి సాగర్, కేశవచారి, పలువురు నాయకులు ఉన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన కంకణాల వెంకట్ రెడ్డి




చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పిడుగు ప్రభాకర్, కుమార్తె శృతి సాయి శ్రీకర్ వివాహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పార్టీల నాయకులు, వ్యాపారస్తులు తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నీర్నెముల గ్రామంలో గ్రామానికి చెందిన చిప్పలపల్లి మధు (29) ఇటీవల మృతి చెందారు, తనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. వారికి జాంబవ మహాసేన తరపున 13300 రూపాయలను మృతుడి భార్య చిప్పలపల్లి రేణుక (25) కు అందజేసి మానవత్వాన్ని చాటుకున్న జాంబవ మహాసేన సభ్యులు, వీరిని పలువురు గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, నోముల ప్రవీణ్, చిప్పలపల్లి ఎల్లయ్య, నోముల శంకరయ్య, నోముల సుదర్శన్, ముత్యాల రమేష్, నోముల విష్ణు, నోముల చిరంజీవి, నోముల మల్లేష్, ఎట్టెల్లి స్వామి, చిప్పలపల్లి నర్సింహ, రాములు, శివ, స్వామి, కిష్టయ్య, మురళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య రామయ్య అక్షింతలు వితరణ

రామన్నపేట, మేజర్‌న్యూస్ : శ్రీ రామ జన్మభూమి క్షేత్రం అయోధ్య రామయ్య అక్షింతలు, రామన్నపేట పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనంతరం పట్టణంలోని పద్మశాలి కాలనీలో ప్రతి గృహముకు అక్షంతలు వితరణ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు వనం హర్షని చంద్రశేఖర్, జెల్లా వెంకటేశం, మామిడ్లపల్లి ధీరజ్, వీరామళ్ళ వెంకటయ్య, నందు, దోంత నాగరాజు, నక్క చంద్రకళ, భక్తులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీ రామ జన్మభూమి క్షేత్రం అయోధ్య రామయ్య అక్షింతలు వితరణ కార్యక్రమం నిర్వహించారు.

అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ



# ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి పేదవారికి గ్యారెంటీగా అందించాలని ఎంపీపీ ధరవత్ కుమారి బాబు నాయక్ కోరారు. శనివారం మండల కేంద్రంలో పచ్యానాయక్ తండ, సూర్యాతండ,బధ్యతండ గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ ప్రజలకు ప్రజా పాలన దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో ప్రతి పేదవాడికి స్థితిగతులు మారుతాయి అన్నారు. ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నవృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎండబ్యూఓ జగదీశ్వర్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ డిపార్ట్మెంట్ శ్రీనివాసరావు, తహసిల్దార్ రాంగారావు, ఎంపీడీఓ లక్ష్మి, ఎంపీఓ టి గోపి, డిప్యూటి తహపిల్దార్ ఝూన్సీ, వ్యవసాయ అధికారి ఆశాకుమారి, వెటర్నరీ డాక్టర్ సంతోష్ కుమార్, కరెంట్ ఏఈ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి టౌన్ ః** ప్రభుత్వం ప్రకటించిన ఈ ఆరు గ్యారంటి పథకాలను భువనగిరి




మున్సిపాలిటి పరిదిలోని 8వ వార్డులో ఉన్న అర్హులైన ప్రతి వారికి అందించే చర్యలు తీసుకున్నామని వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి తెల్పారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాటలాడుతు తన వార్డులో అర్హులైన పేదలు ఆరు గ్యారంటి పథకాలకు ధరఖాస్తు చేసుకున్నందుకు ధన్యవాదంలు తెల్పుతు, అర్హులైన వారికి వచ్చేలా తాను కృషి చేస్తానని తెల్పారు. తన వార్డులో శనివారం చివరి రోజు వరకు 600 ధరఖాస్తులు వచ్చాయని తెల్పారు. ఈ కార్యక్రమములో కో-అప్షన్ సభ్యులు సబిత గోపాల్, అధికారులు షపియోద్దీన్, లక్ష్మి,దరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ సరోజ పాల్గొన్నారు.



**బీబీనగర్ ః** అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అందరికీ అభివృద్ధి ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాఘువాపురం, రహీంఖాన్‌గూడెం గ్రామంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రజల వద్దకు తీసుకొచ్చారని అన్నారు. ప్రజాపాలనతో ఎంతో మంది పేద ప్రజలు గత 9 ఏళ్ల నుండి పడుతున్న ఇబ్బందులు అధికారులకు చెప్పుకోవడానికి అవకాశం వచ్చిందని అన్నారు. ప్రజల వద్దకే నేరుగా వెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేసుందన్నారు. ఆర్హులైన ప్రతీ పథకానికి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు చేరువగా పాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.అర్హులందరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని ఆదర్శవంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏటువంటి సమస్యలు వచ్చిన పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, సర్పంచ్ రక్తని స్వప్నకృష్ణ,మంచాల రవికుమార్,ఉప సర్పంచ్ అంబటి మంగచంద్రయ్య,రాపాక జంగయ్య యాదవ్,ఎంపీటీసీలు గోళి నరేందర్ రెడ్డి,టంటం బార్గవ్,గుంటిమీది అండాలు,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,మండల అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, నాయకులు ఆంగమయ్య గౌడ్,పంజాల పెంటయ్య గౌడ్,గడ్డం బాల్ రెడ్డి, శ్రీకాంత్, సంతోష్,పల్లా భాస్కర్ రెడ్డి,వార్డు సభ్యులు జనమ్మోన్ రెడ్డి,పీడీఈ నారేందర్, ఎంపీడీఓ శ్రీవాణి,ఎంపీఓ స్వాతి,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**భువనగిరి రూరల్ ః** తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం చెపట్టిన ప్రతిష్టాత్మక




కార్యక్రమము ప్రజాపాలన కార్యక్రమము చివరి రోజైన శనివారం భువనగిరి మండల పరిదిలోని ఆనంతారం, వడపర్తి,బ్డ సోమారం గ్రామాలలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమములో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పాల్గోన్ని మాటలాడుతు, కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని,ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముందు వరసలో ఉంటుందని తెల్పారు. ఈ "ఆరు గ్యారంటి" పథకాలను పేద ప్రజలందరు తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 100 రోజులలో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని తెల్పారు. ఈ కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలు పాల్గోన్నారు.

**రామన్నపేట :** మండలంలోని పల్లివాడ గ్రామంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ లాల్ బహదూర్ విచ్చేసి సీఎం సందేశం చదివి ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు ఆరు గ్యారంటీల పథకాల కోసం దరఖాస్తును అధికారులకు అందజేసిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడమంచి సంధ్య స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల రాజి రెడ్డి, గ్రామఉప సర్పంచ్ కల్లూరి నాగేష్. మండల వ్యవసాయ అధికారి ప్రద్మజా, ఆర్ డబ్యస్ ఏఈ ప్రశాంత్ రెడ్డి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు జలపాల చంద్రమ్మ, కన్నెబోయిన నాగరాజు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** పుట్టగూడెం గ్రామాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ



విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు .శనివారం రాజపేట మండలం పుట్టగూడెం, కొండేటి చెరువు గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు. అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళల ఇంటి ఖర్చుల కోసం 2500 రూపాయల ఆర్ధిక సహాయం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతి ఏటా రైతు భరోసా క్రింద 15 వేలు, భూమి లేని నిరుపేదల రైతు కూలీలకు 12 వేలు, చేయూత క్రింద 4 వేల రూపాయల పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోతున్నదని, విద్యా వికాసం పథకం క్రింద విద్యార్థులకు త్వరలో అమలుజరుపుతున్నట్లు తెలిపారు.పుట్ట గూడెం గ్రామాన్ని దత్తత తీసుకొని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కొండేటి చెరువులో ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్ట్ భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి రోడ్లు కోసం నిధులు తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దేవి రాములు, విజయ కనకయ్య, జడ్పి సిఇఓ కృష్ణారెడ్డి, తహశీల్దార్ దామోదర్, ప్రజల పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల మండలం సుంకేనపల్లి గ్రామంలో "ప్రజా పాలన"లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొనీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను



ప్రజలకు అందించడమే ప్రజా పాలన అని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబం దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహాసి ల్దార్ దశరథ నాయక్, సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, ఎంపీఓ పద్మ, సీనియర్ అసిస్టెంట్ రేణుక, ఉప సర్పంచ్ బాతరాజు రవీందర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల యాదయ్య, వార్డ్ మెంబర్లు ప్రభుత్వ అధికారులు వివిధ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**మునుగోడు :** ఆరు గ్యారంటీల పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు



చేసుకోవాలి ఆని ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ అన్నారు. శనివారం మునుగోడు మండల కేంద్రంతో పాటు జక్కలీవారిగూడెంలో అభయహస్తం ఆరు గ్యారంటీ ల దరఖాస్తుల స్వీకరణను కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారంటీల పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుకు ప్రతి ఒక్కరూ రసీదు తీసుకోవాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తు ఫారంలో తప్పులు నింపకూడదని ప్రజలకు వివరించారు. అనంతరం అధికారులు సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అర్.భాస్కర్, ఎమ్మార్వో ఏం.నరేందర్, సబ్ ఇన్స్‌పెక్టర్ చందా వెంకటేశ్వర్లు, మునుగోడు సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు, జక్కలివారిగూడెం సర్పంచ్ జక్కల శ్రీను, మునుగోడు పంచాయతీ కార్యదర్శి మురళి మొహన్, జక్కలవారిగూడెం పంచాయతీ కార్యదర్శి శ్వేత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దళిత బంధు నిధులు ఖాతాలో జమ చేయాలి

## దళిత బంధు లబ్ధిదారుని విజ్ఞప్తి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : గత కెసిఆర్ సర్కార్ మంజూరు చేసిన దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దళిత బంధు లబ్ధిదారుడు కొండగడుపుల ఎల్లయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన పలువురు దళితులను రెండో విడత దళిత బంధు పథకం కింద ఎంపిక చేశారని ఆయన తెలిపారు. ఎంపీడీవో గ్రామపంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారుల నుంచి వాటికి సంబంధించిన అన్ని పత్రాలు తీసుకొని పరిశీలన చేసి దళిత బంధు పోర్టల్ లో పేర్లను నమోదు చేసి బ్యాంకుల్లో కూడా దళిత బంద్ జీరో అకౌంట్ తీయించారని గుర్తు చేశారు. మంజూరైన నిధులు అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో కలెక్టర్ అకౌంట్లో జమ చేశారని, ఆ నిధులను విడుదల చేసి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామెల్ చొరవ తీసుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నిధులు మంజూరయ్యేలా చూడాలని కోరారు.

## శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో

# శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలోని వేంచేసి ఉన్న శ్రీ భూదేవి లక్ష్మీదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు జరుగుతున్నాయి. శనివారం ఆలయంలో శ్రీ భూదేవి లక్ష్మీదేవి సమేత చెన్నకేశవస్వామి వారికి అర్చకులు గోపి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన పాశురాన్ని పఠించి ఈపాశురంలోని తాత్పర్యాన్ని భక్తులకు వివారించారు. అనంతరం అర్చకులు గోపి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ జానకి, మీర్యాల వేంకటయ్య కవిత,దుశర్ల నరేందర్ పారిజాత, లవనం కిరణ్ కుమార్ ప్రియాంక, జినుకల నర్సింహా దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

# “ఆరు గ్యారంటీ”పథకాలతో తెలంగాణ ప్రజల జీవన స్థితిగతులు మెరుగు

## – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ : “ఆరు గ్యారంటీ”పథకాలతో తెలంగాణలోని పేద ప్రజల జీవిత ప్రమాణాలు మెరుగుపడుతాయని భువనగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తెల్పారు. ప్రజాపాలన చివరి రోజైన శనివారం భువనగిరి మండల పరిదిలోని వడపర్తి గ్రామములో గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా పాల్గొని మాటలాడుతు ఈ ఆరు గ్యారంటి పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంత మంచి అవకాశం గతంలో ఏ ప్రభుత్వం ప్రజలకు అందివ్వలేదని అన్నారు. ప్రజల జీవన స్థితిగతులు మురుగు పరిచినప్పుడే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చేందుతుందని తెల్పారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హమీలను అమలు చేయడంలేదని ప్రతి పక్షా పార్టిలు గొగ్గొలు పెడుతున్నాయని, ఇప్పటికే ఇచ్చిన హమీలలో 2 గ్యారంటి పథకాలను అమలు చేయడం జరిగినదని, 100 రోజులలో పూర్తిగా అమలు చేయడం జరుగుతుందని తెల్పారు. ఈ ప్రజాపాలన కార్యక్రమములో భువనగిరి జెడ్‌పిటిసి బీరు మల్లయ్య, భువనగిరి ఎంపిపి నరాల నిర్మాల, డిఆర్‌డివో నాగిరెడ్డి, ఎంఆర్‌వో అంజిరెడ్డి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, భువనగిరి మున్సిపాల్ కౌన్సిలర్లు ప్రమోద్ కుమార్, తంగళపల్లి రవికుమార్, చిక్కుల వెంకటేష్, మజర్, చిక్కుల స్వామి తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా ఆమనగంటి శేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం నేరడ గ్రామం చెందిన ఆమనగంటి శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం ఆయన నివాసంలో స్నేహితులు అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి అట్టహాసంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరము మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలను మన్ననలు పొందుతున్నరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐతరాజు నరేష్, స్వామి, ఐతరాజు రాజు, వెంకన్న, వడ్డగాని మహేష్, దేవ, రాపోలు గణేష్, కడారి నాగరాజు, రేవెల్లి లింగస్వామి, బొంగు స్వామి పెందోట సురేష్, వడ్డేపల్లి శ్రీకాంత్, రాపోల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం

# ఆర్గనైజింగ్ సెక్రటరీగా హనుమంతు యాదవ్



చింతపల్లి, మేజర్ న్యూస్ : నల్లగొండ జిల్లా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్గనైజింగ్ సెక్రటరీగా మాల్ భారతి జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూదినమోని హనుమంతు యాదవ్ ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా సిబ్బంది, విద్యార్థులు ఏలూరు ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. ”ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు” అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.

# జీఎస్‌టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్‌టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్‌టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్‌టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్‌టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్‌టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్‌టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్‌టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ. 11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్‌ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్‌టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్‌టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే...

## నేటి విద్యార్థులే భావిభారత పౌరులు

### డీఎస్పీ ప్రకాష్



కోదాడ, మేజర్‌న్యూస్ : నేటి విద్యార్థులే భావిభారత పౌరులని డీఎస్పీ ప్రకాష్ అన్నారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గత నెల 17న పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు ప్రదానోత్సవంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జయదీప్‌రెడ్డి, యరగాని పవన్, పత్తిపాటి కీర్తి, భవ్యశ్రీ, అమీన్ సాయివర్షిత, విజయలక్ష్మిలకు బహుమతులు అందజేశారు. నాయకులు మేకల శ్రీనివాసరావు, చేపూరి కొండలు, నరేష్, కరస్పాండెంట్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, బాణాల నాగరాజు, రామారావు, హనుమంతరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభంకు ఘన సన్మానం



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః భువనగిరి అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొంది ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మొదటిసారిగా మండలంలోని రాఘవాపురం గ్రామానికి వచ్చిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పూలమాల, శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రక్తని స్వప్నకృష్ణ, ఉప సర్పంచ్ అంబటి మంగచంద్రయ్య, వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్

నల్లగొండ జిల్లా బ్యూరో



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఆరు వార్డులలో ప్రజా సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం జనవరి6, 2024 రోజున వార్డ్ నె. 43,వార్డ్ నె. 44, వార్డ్ నెం. 45, వార్డ్ నెం. 46, వార్డ్ నెం. 47, వార్డ్ నెం. 48 వార్డులలో వార్డు సభ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు వార్డ్ నెం. 48 నాగార్జు కాలనీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ప్రజా సభ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు సంబంధిత వార్డు కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, వార్డ్ ప్రజలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడం పట్ల హర్షం

### తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల నియోజకవర్గ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే తెలంగాణ మలిదశ ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడం హర్షనీయమని తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు అన్నారు. శనివారం తెలంగాణ ఉద్యమకారలు ప్రజా పాలన ముగింపు కార్యక్రమం సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు పట్టణంలోని 24 వార్డులో ఉద్యమకారుడు యడ్ల విజయ్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించకుండా గత ప్రభుత్వం అన్యాయం చేసిందని నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీ మేరకు వారిపై ఉన్న కేసులను ఎత్తివేశారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వారికి ప్రత్యేక అవకా శాలు కల్పించడం పట్ల హర్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఆకుల నరసింహా రావు, ఉపేందర్ రెడ్డి, ఆర్పి సునీత, మేరీ, వల్లపుదాసు లక్ష్మయ్య, గుంజ శ్రీను, ప్రతికంఠం నర్సరాజు, ముకీద్, నాగవెల్లి శివ, నరేష్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

### పాల్గొన్న అంతటి పారిజాత నరసింహా గౌడ్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడుగ్రామానికి చెందిన అయ్యప్ప మాలాదారులు మండలకాలం పూర్తిచేసి, శనివారం శబరిమలైకు ప్రయాణమయ్యారు. స్థానిక శ్రీ సీతారామచంద్రుల దేవాలయంలో పూజకార్యక్రమాలు నిర్వహించుకుని, స్వాములందరూ ఇరుముడి కట్టుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటిపారిజాత నరసింహగౌడ్ దంపతులు అయ్యప్పస్వాములకు పూలమాలలు వేసి సన్మానించారు. శబరి యాత్ర విజయవంతం కావాలని అయ్యప్పను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రుద్రమకాచారి, వెల్ది రాఘవరెడ్డి, ఆరూరి భరత్, ఎల్లంల బసవయ్య, ఆరూరి శివకుమార్, పిట్టలశ్రీను, ముత్యం చారి, కిషన్, వెంకట్ రెడ్డి, వేషాల శివ, కన్నే స్వాములు, పత్తిశివ, దేవిరెడ్డి నవీన్, కర్ధురిరుషిధర్ తదితరులు స్వాములు అందరూ శబరిమలైకి తరలివెళ్లారు.

## ఘనంగా సామ్యూల్ జన్మదిన వేడుకలు

### పాస్టర్ వి.ఏసయ్య



కోదాడ, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ బాప్టిస్ట్ సంఘ కాపరి సామ్యూల్ 80వ జన్మదిన వేడుకలను నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ వి ఏసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వి జానకి ఏసయ్య, జాన్, విజయానంద్, గురునాథ్, ప్రసాద్, మేరమ్మ, మౌనిక, రాణి, ద్రాక్షవల్లి, తబిత, గురవమ్మ, సలోమి, సువార్త పాల్గొన్నారు.

## మల్లుకు చిత్రపటం అందజేసిన పున్న కైలాష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్కను శనివారం హైదరాబాద్‌లో వారి నివాసంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేతన్న నేత మర్యాదపూర్వంగా కలిసి శాలువా తో ఘనంగా సత్కరించి వారి చిత్రపటాన్ని అందజేసినారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో భర్తీ చేయబోయే నామినేటేడ్ పదవులలో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మేకల మల్లయ్య, కాంగ్రెస్ యువ నాయకులు కాటం వెంకన్న, నాగార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చొల్లేడు సర్పంచ్ ఆర్థిక సహాయం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చొల్లేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఉడుగుండ్ల శీలయ్య అకస్మాత్తుగా మరణించగా విషయం తెలుసుకున్న చోల్లేడు గ్రామ సర్పంచ్ జనిగల మహేశ్వరి సైదులు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు.అనంతరం ఉడుగుండ్ల శీలయ్య కుటుంబ సభ్యులకు రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగపాక యేసు, మాజీ ఎంపీటీసీ బొడ్డు నరసింహ, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పా వెంకటరెడ్డి, మాజీ మండల, గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి శ్రీను, అధికార ప్రతినిధి వనం లింగయ్య, మండల కార్మిక విభాగం అధ్యక్షులు కట్కూరి శంకర్, మాజీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు వంగూరి శంకర్, బొడ్డు రవి, గాదగోని సత్యనారాయణ, వార్డు మెంబర్ గొల్లబొడ్డు యాదయ్య, వంగూరి సత్యనారాయణ, వంగూరిగూడెం వనం బిక్షం, వంగూరి బాలరాజు, బైరుగొండ ప్రేమ్ కుమార్, బుడిగపాక కాశయ్య, కట్కూరి అంజయ్య, జింకల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

